ChimataMusic.com

# నెలరాజా.. పరుగిడకు..

**చిత్రం: అమరగీతం (1981)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: ఇళయరాజా**

## పల్లవి:

నెలరాజా.. పరుగిడకు..
చెలి వేచే.. నా కొరకు॥
ఒక్కమారు పోయి, చెలిని గాంచుమా..
నివేదించుమా.. విరహమే..

నెలరాజా.. పరుగిడకు..
చెలి వేచే.. నా కొరకు॥
ఒక్కమారు పోయి, చెలిని గాంచుమా..
నివేదించుమా.. విరహమే॥

నెలరాజా.. పరుగిడకు..
చెలి వేచే.. నా కొరకు॥

## చరణం 1:

మబ్బులలో తళుకుమనే మెరుపేలే చెలి అందం..

ముచ్చటగా ముత్యంలా మెరిసిపడే సఖి పరువం॥

వాడిపోనిదీ.. వనిత యవ్వనం..

ఆడిపాడితే.. కనుల నందనం..

అణువణువు విరిసేలే లావణ్యం॥

నెలరాజా.. పరుగిడకు..

ఒక్కమారు పోయి, చెలిని గాంచుమా..

నివేదించుమా.. విరహమే॥

నెలరాజా.. పరుగిడకు..

## <u>చరణం 2:</u>

ముంగిటనే రాచిలుక పలికేను స్వాగతము..

మురిపెంగా తమ రాక నా చెలితో తెలిపేను..

ముంగిటనే రాచిలుక పలికేను స్వాగతము..

మురిపెంగా తమ రాక నా చెలితో తెలిపేను॥

కొండవాగులా.. మల్లెతీగలా..

పులకరించినా.. సన్నజాజిలా..

విరహిణిలా వేచేను జవరాలే॥

నెలరాజా.. పరుగిడకు..

చెలి వేచే.. నా కొరకు॥

ఒక్కమారు పోయి, చెలిని గాంచుమా..

నివేదించుమా.. విరహమే॥

**నెలరాజా.. పరుగిడకు!!**